# తప్పుడు నిర్ణయం



మనిషి జీవితంలో తప్పు చెయ్యడం సహజం. కానీ ఒక్క తప్పుడు నిర్ణయాన్ని, మూడవ వ్యక్తి ఎలా వాడుకుంటాడో ఈ పుస్తకం చదివిన తరువాత మీకు అర్థమౌతుంది.

యస్. శ్రీధర్

This story and characters are fictitious. Any resemblance to persons living or dead is coincidental. The opinions expressed are those of the characters and should not be confused with the author.

# విషయసూచిక


| | |
|---|---|
| డేటింగ్ | 01 |
| రాత్రి ప్రయాణం | 12 |
| ప్రతీకారం | 28 |
| నా మాట | 44 |

# డేటింగ్

నా పేరు అజయ్, నా వయస్సు 23. ఓ సాఫ్ట్వేర్ కంపెనిలో ఉద్యోగం చేస్తున్న. నా గర్ల్ ఫ్రెండ్ పేరు మిత్ర. ఇంజినీరింగ్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతుంది.

అజయ్: రాత్రి 9గం. ఫోన్, హలో మిత్ర ఏంటి డిన్నర్ అయ్యిందా

మిత్ర: నీది అయ్యిందా.

అజయ్: ఆ అయిపోయింది, నీతో ఫోన్లో మాట్లాడదామని, ఇలా బయటికి వచ్చ.

మిత్ర: ఏమిటి రేపటి ప్లాన్ గురించేనా?

అజయ్: ఆ అవును, ఏమైన ఆలోచించావ?

మిత్ర: ఆ చించాను, పేపర్ని. ఆ సంధ్య నీ బుక్కు నీ టేబుల్ మీద పెట్టేసా తీసుకో.

సంధ్య: ఎవరు ఫోన్లో అజయా?

మిత్ర: అవును

అజయ్: ఎవరు సంధ్యనా?

సంధ్య: హాయ్ అని చెప్పు.

మిత్ర: ఆ అవును, సరే చెప్తా..

మిత్ర: సంధ్య, నా ఫ్రెండ్, క్లాస్మేట్ మరియు రూం మేట్.

అజయ్: సంధ్య ఎలా వుంది?

మిత్ర: తనకేమైంది లక్షణంగా ఉంది.

అజయ్: సరే మరి అమ్మ ఫోన్ చేస్తుంది, రేపు మాట్లాడుకుందాం బాయ్. ఉమ్ మ....

మిత్ర: ఉమ్ మ....

అజయ్: అమ్మ ఏంటి

అమ్మ: ఎక్కడున్నావ్ నీతో పనుంది ఇంటికిరా చెప్తాను.

అజయ్: ఆ అమ్మ వస్తున్న, ఇంటి ముందే ఉన్నా.

అజయ్: అమ్మ చెప్పు ఏంటి విషయం

అమ్మ: నీ ఫ్రెండ్ కారు ఇస్తానన్నాడు కదా తీసుకొచ్చేయ్. రేపు సాయంత్రం మీ అక్క నిశ్చితార్థానికి బట్టలకు రేపు వెళ్దామా?

అజయ్: రేపు పనుంది ఎల్లుండి తప్పకుండా వెళ్దామ్మ

అమ్మ: రేయ్ మూడు రోజులు సెలవు పెట్టానన్నావు కదరా అదేంటి ఇలా అంటున్నావు

అజయ్: రేపు చిన్న పనుంది అది అయిపోతే ఫ్రీగా ఉంటా

అమ్మ: సరే మరి

అజయ్: మిత్రకు గుడ్ నైట్ మెసేజ్ పెట్టేసి పడుకున్న

అజయ్: నిద్ర లేవంగనె ఫోన్ తీసి చూస మిత్ర నుండి మెసేజ్లు, ఏం ప్లాన్ చెశావు?

అమ్మ: ఏరా నిద్ర లేవంగనే ఫోనేనా

అజయ్: మెసేజ్లు చూస్తున్న అంతే, మా అమ్మ రేడి అయిపోయి నాకు, అక్కకు దోసలు వేస్తుంది. అమ్మా, అక్క ఎక్కడ కనిపించట్లేదు.

అమ్మ: మీ అక్క స్నానం చెస్తుంది, తనకు ఏదో పని ఉందంట నువ్వు తనను బైక్లో డ్రాప్ చేయ్ సరేన

అజయ్: ఆ సరే.

అమ్మ: మీ అక్కకు నిశ్చితార్థానికి వచ్చినప్పుడు రాధిక ఆంటి వాళ్ళు నిన్ను కూడ చూస్తారు

అజయ్: నెనేమైన అమ్మాయినా నన్ను చూడటానికి

అమ్మ: అప్పుడు నీ సంబంధం కూడా ఓకే చేసుకుందాము

అజయ్: అదేమి కుదరదు, నాకు ఆల్రెడి గర్ల్ ఫ్రెండ్ ఉంది కదా

అమ్మ: ఆ ఏంటి

అజయ్: అమ్మ అక్క వచ్చింది, అక్కను డ్రాప్ చెయ్యాలి కదా అని చెప్పేసి జారుకున్న

అక్క: పదరా  బస్ స్టాప్ దగ్గర నన్ను డ్రాప్ చేయ్. అమ్మ.. బాయ్....

అమ్మ: జాగ్రత్తగా వెళ్ళండి

అక్క: కాఫీ షాప్ దగ్గర ఆపు.

అజయ్: అదేంటి బస్ స్టాప్ అని అన్నావు అమ్మ దగ్గర, ఇప్పుడు కాఫీ షాప్ దగ్గర ఆపు అంటున్నావు

అక్క: అవును మీ బావ వచ్చారా

అజయ్: అక్క నువ్వు సూపర్

అక్క: ఏంట్రా రావట్లేదా, బావతో రెండు మాటలు మాట్లాడవా

అజయ్: అక్కా కార్ తీసుకోవాలి, ఇంకా నాకు పనివుంది. తరువాత కలుస్తాలే.

అక్క: సర్లే జాగ్రత్తగా వెళ్ళు

అజయ్: ఆ సరే బాయ్

అజయ్: హెయ్ సుధీర్ కార్ కోసం నీ దగ్గరకే వస్తున్న. మరి నువ్వు ఎక్కడికి

సుధీర్: మీ ఇంటి వైపే

అజయ్: సర్లే పదా

అజయ్: రేయ్ ఇంట్లోకిరావా

సుధీర్: నన్ను ఇంట్లో డ్రాప్ చేసి వెళ్ళు

అజయ్: సరె పదా, కార్ మళ్ళి ఎప్పుడు ఇవ్వల్రా

సుధీర్: ఎప్పుడైన ఈరా, కాని పెట్రోలు వేసుకో

అజయ్: ఆ సరే రా

అజయ్: అమ్మా నేను బయటికి వెళ్తున్నా. రావడానికి రాత్రి కావచ్చు లేదా రేపు ఉదయం వస్తా

అమ్మ: నీ పని బాగుందిరా నిశ్చితార్థానికి కార్ తీసుకొని, నువ్వు బయటకు తిరుగుతున్నావు

అజయ్: అమ్మా నిశ్చితార్థానికి అందరిని పిలవాలికదా, సరేనా బాయ్..

అమ్మ: జాగ్రత్త రా

అజయ్: ఇక నేను నేరుగా మిత్ర కాలేజీకి వెళ్ళి తనను పికప్ చెసుకున్నా.

మిత్రకు ఫొన్ చేశా, ఆ మిత్ర నేను మీ కాలేజీకి వస్తున్నా, బయటకు వచ్చై

మిత్ర: ఆ సరే

మిత్ర: హలో వచ్చావ

అజయ్: నేను ఎంట్రెన్స్ దగ్గరున్న వచ్చేయ్

మిత్ర: ఆ సరే

అజయ్: ఇప్పుడు చెప్పు ఎక్కడికి వెల్దాం

మిత్ర: ముంబై కఫెకి

అజయ్: అక్కడ ఏంటి స్పెషల్

మిత్ర: ఏమి లేదు అమ్మ వాళ్ళు వచ్చినప్పుడు కాఫి తాగడానికి ఇక్కడే వస్తుంటాము.

అజయ్: ఏమిటి అదోలా ఉన్నావ్

మిత్ర: ఆ అబ్బాయి నన్నే చూస్తున్నాడు

అజయ్: అలాగా, అయితే ఇటువైపు వచ్చి కూర్చొ.

మిత్ర: సరే, ఇంకా ఎన్నాల్లు ఇలా మనము డేటింగు, మా ఇంట్లో ఎల్లుండి నన్ను చూడటానికి వస్తున్నారు

అజయ్: జొక్ చేస్తున్నావుకదా

మిత్ర: నీకు చెబితే అర్థం కావట్లేదా

అజయ్: ఆ విషయం ఇప్పుడా చెప్పేది ఆ.. చెప్పు ఇప్పుడా చెప్పేది...

మిత్ర: హ హ హ ... నమ్మేసావుకదా ఇడియట్

అజయ్: అమ్మయ్యా.... కాసేపు నా హార్ట్ బీట్ సర వేగంతో కొట్టుకుంది.

హాస్టల్కి ఫోన్ చెశావ

మిత్ర: ఇప్పుడు చేస్తా.

హలో ఆంటీ నేను ఇంటికి వెళ్తున్నాను రేపు వస్తాను

హాస్టల్: సరే మిత్ర వెళ్ళిరా

మిత్ర: మనము ఏదైన సినిమాకి వెళ్దామా

అజయ్: సరే వెళ్దాం

మిత్ర: వర్ల్డ్ ఫేమస్ లవ్వర్, ఆ సినిమాకి వెళ్దామా

అజయ్: ఆ వెళ్దాం, బుక్ చేయ్

మిత్ర: రెండు కార్నర్ సీట్స్ బుక్ చెయ్యనా

అజయ్: అంటే ఆ మూల ఒకటి, ఈ మూల ఇంకొకటనా నీ ఉద్దేషం

మిత్ర: హ హ నేను అనుకున్నదే సరిగ్గా ఎల చెప్పావు

అజయ్: ఇప్పుడు నీ మొహం పచ్చడవ్వుద్ది

మిత్ర: హ హ హ.......

అజయ్: నేను కారు పార్క్ చేసి వస్తా నువ్వు చెక్ ఇన్ దగ్గర వెయిట్ చేయ్

మిత్ర: ఆ సరే

అజయ్: బాయ్

మిత్ర: తొందరొచ్చై

కాసేపు తరువాత

మిత్ర: ఏంటి ఇంతసేపు పట్టింది

అజయ్: స్థలం దొరకలేదు టాప్ ఫ్లోర్కి వెళ్ళాల్సొచ్చింది

మిత్ర: సర్లే పదా తొందరగా, ఇంకా తాగడానికి ఏదయినా ఆర్డర్ ఇచ్చి వెళ్దాం

అజయ్: నీకు ఎప్పుడూ తిండిగోలే

మిత్ర: అలాగా... అయితే భోజనం చేసి వద్దాము సినిమాకి

అజయ్: సారి సారి ఊర్కే తమాష చేశాలే కోపం తెచ్చుకోవద్దు

మిత్ర: నేను కూడా తమాషే చేశాలే

సినిమా థియెటర్ లోపలకు వెళ్ళాక

అజయ్: పదా ఆ చివర నువ్వు ఈ చివర నేను

మిత్ర: మూసుకొని రా! గమ్మున

అజయ్: మొబైల్ వైబ్రేషన్ మోడ్లో పెట్టుకో

మిత్ర: పెట్టేశా

అజయ్: మిత్రా లే మన జాతీయ గీతం

మిత్ర: సారి లేస్తున్నా

సినిమా ఇంటర్వెల్ వచ్చిన తరువాత

అజయ్: విజయ్ దేవరకొండ ఆక్టింగ్ ఇరగదీసారబ్బా

మిత్ర: ఇలాంటి విరహపు సీన్స్ ఆయన తప్ప ఎవ్వరికి అంతగా సూట్ కావు

అజయ్: ఆయన ఆక్టింగ్ లో ప్రాణం ఉంది అందుకే నా కంట్లో నీళ్ళు ఆగలేదు

మిత్ర: నాకు కూడ. ఇందులో తెలంగాణ స్లాంగ్ సూపర్. తరువాత విడిపోయిన బాధలో ఏడ్వటం హార్ట్ టచ్చింగ్ అసలు.

అజయ్: రాయి-రాయి-రాయి అంటే అంత ఈజీనా రాయడం-డైలాగ్ వినంగనే, స్కూల్ టీచర్ భాగ్య మేడం గుర్తొచ్చింది. ఆ మేడం అనేది ఎంత రాస్తే అంతగా గుర్తుండి పోతాయని

అజయ్: స్నాక్స్ వచ్చాయ్ తిందాం

మిత్ర: ఎవరో తిండి ధ్యాస అన్నారు

అజయ్: ఈ...

మిత్ర: చూశావ నీకంటే నాకు ముందు జాగ్రత్త ఎక్కువని అర్థమయిందా

అజయ్: ఓకే తిందాం....

సినిమా అయిపోయిన తరువాత

అజయ్: ఆ ఫ్రెంచ్ స్లాంగ్ అక్కడి స్టోరి బాగుంది కదా

మిత్ర: మీ అబ్బాయిలంతా ఇంతే అందమైన అమ్మాయి కనిపిస్తే చాలు, ట్రాప్ చెయ్యడం తరువాత పని కానించడం, ఎక్కువ సమయం ప్రేమగా మాట్లాడుతూ ఎక్కువ సేపు గడపలేరా?

ఎప్పుడూ అదేనా... ఛీ...

అజయ్:

అజయ్: క్లైమాక్స్ సీన్ కు నా కళ్ళలో నీరు ఆగలేదనుకో

మిత్ర: అవును నాకు కూడా

అజయ్: కారు తీసుకొస్తాను బయట ఉండు

మిత్ర కారు ఎక్కిన తరువాత

అజయ్: ఇక్కడ దగ్గరలో ఉండే హోటల్ కు వెళ్దామా

మిత్ర: ఓకే

అజయ్: ఇప్పుడు సమయం ఐదు అయింది బీచ్ కు వెళ్దాం

మిత్ర: సో స్వీట్ ఆఫ్ యు

అజయ్: బీచ్లో బాగా ఎంజాయ్ చేశాము కదూ.

మిత్ర: అదేంటి చిన్న పిల్లాడిలా అంతసేపు మట్టితో ఆడుకున్నావు

అజయ్: బాల్యంలో ఉన్నంత ఆనందం ఏ వయస్సులోను, ఏ విషయములోను లేదు తెలుసా?

మిత్ర: నువ్వు ఇక ఎమోషనల్ అవ్వకు ప్లీస్.

అజయ్: ఆ... సరే. ఇప్పుడు సమయం రాత్రి 8 గం.లు అయింది. డిన్నర్ చేసి అలా లాంగ్ డ్రైవ్ వెళ్దాం ఆ తరువాత తిరుగు ప్రయాణం. ఉదయమైన తరువాత నిన్ను హాస్టల్ దగ్గర డ్రాప్ చేస్తే సరిపోతుందా.

మిత్ర: ఉదయం 8 గం.లు డ్రాప్ చేస్తే సరిపోతుంది.

అజయ్: ఇది నా ప్లాన్ ఓకేనా.

మిత్ర: ఓకే కాని బాబూ కానీ......

..........****..........

## రాత్రి ప్రయాణం

యఫ్.యం. లో మంచి రొమాంటిక్ పాట ఆ తరువాత శ్రోతలు వాళ్ళ ప్రియుడు/ప్రియురాలికోసం వ్రాసిన సందేశాన్ని రొమాంటిక్ గా ఆ రేడియో జాకి కోయిల లాంటి మధురమైన స్వరముతో చెబుతోంది.

మిత్ర నా ఎడమ చేతిని పట్టుకొని నాతో ప్రేమగా మాట్లాడుతూ ఉంది. నేను ఆమె మాటలలో మైమరచిపోయాను. నేను మైమరచిపొయి కార్ నడిపితే రోడ్డు మీద ఉన్నవాడు ఈ లోకాన్నే మరచిపొవాల్సొంటుందని. ఇక కారుని నెమ్మదిగా నడుపుతున్నా. అలా కార్ డ్రైవ్ చేసుకుంటూ వెల్తున్నాము. నేను ఒక ముద్దు ఇస్తావా అని అడిగా దానికి మిత్ర నడి రోడ్లోనా అని అటు తిరిగి బయట చూస్తుంది అలా చెప్పిన తరువాత కొద్ది దూరంలో నేను ఒక హా

హాస్పిటల్ పార్కింగ్ దగ్గర ఆపాను. ఏంటి ఇలా ఎక్కడికో తీసుకొచ్చేసావ్. నీకు రోడ్డు మీద ముద్దు పెట్టడం ఇష్టం లేదు కదా అందుకే ఇలా. నేను ఆమె కళ్ళను తను నా కళ్ళను అలా కొద్దిసేపు చూస్తూండిపోయాము. మిత్రకు ముద్దు పెట్టబోతే తను నా చేయి పట్టుకొని చేతికి ముద్దు పెట్టి ఇంక అంతే

అని నవ్వుతూ అటు వైపు తిరిగి కూర్చోనింది. నేను చేతికి కాదు అని చెప్పిన తరువాత తను సిగ్గుతో వెనుక సీట్లో వెళ్ళి కూర్చోనింది. నేను వెనక్కు రావాలా అని అడిగితే సమాధానం ఇవ్వలేదు. నేను వెనక్క సీట్లో వెళ్ళి ఆమెను నా దగ్గర తీసుకున్నాను. తను నన్ను కళ్ళు మూసుకోమని చెప్పి నా చెంప మీద ముద్దు పెట్టింది. కాసేపు తరువాత ఇక నేను ముందు సీట్లో వెళ్ళి కూర్చుంటా అని చెబితే వద్దూ ఇక్కడే కొద్దిసేపు కూర్చో అన్నది. అలా కాసేపు అయిన తరువాత మేమిద్దరం ఒకరి కళ్ళల్లో ఒకరు చూసుకుంటూ ఇద్దరం చాలా దగ్గరికి వచ్చేశాము. ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరికొకరు చెయ్యి పట్టుకొని ఇక ఆమె పెదాలను నేను నా పెదాలతో ముద్దు పెట్టబోతున్నాను, అంతలో దూరం నుంచి కారు లోపల ఒక్కసారిగా వెలుతురు వచ్చింది. హఠాత్తుగా మేమిద్దరం ఉలిక్కిపడ్డాము.

ఖాకి ప్యాంట్, వైట్ షర్ట్ వేసుకున్న ఒక వ్యక్తి మొబైల్ కెమరా లైట్ను మా మీద వేస్తూ మేము కారులో కూర్చొని ఉన్న చోట వైపు డోరు తీసి నన్ను వీడియో తీస్తూ, ఇక్కడ ఏమి

చెస్తున్నారు, ఆ.. అని బెదిరించాడు. నేను ఏమీ లేదు అన్నాను అతన్ని ఎదురుకొని వీడియో తియ్యొద్దు అని చెబితే నా తల నుండి కాళ్ళ వరకు వీడియో తీశాడు. ఇక అతను లోపల కూర్చున్న మిత్రను వీడియో తీయబోతే అతన్ని బయటకు లాగి చేయి చేసుకున్న అంతలో అతను పోలీసు మీదనే చేయి చేసుకుంటావ్రా అన్నాడు. నేను భయపడిపోయి సార్ సారి సార్ అనంగనే. సార్...ఆ మీ ఇద్దరిని ఇప్పుడు పోలీసు స్టేషనుకు తీసుకొని పోవాలి అన్నాడు. సార్ ఈ సమస్యను ఇక్కడే సాల్వ్ చేద్దం సార్ అంటుండంగనే అతను పోలీసు స్టేషనుకు ఫోన్ చేసి హలో సార్ జాన్ మాట్లాడుతున్నాను సార్. అవును సార్ ఆ కేసే సార్ ఇక్కడే హాస్పిటల్ పార్కింగ్లో సార్, అదే పని సార్ ఒక అబ్బాయి ఒక అమ్మాయి సార్ అని చెప్పేసి ఫోన్ పెట్టేశాడు. అంతలో ఇంకొక వ్యక్తి వయస్సు సుమారు 50 ఏళ్ళు ఉండొచ్చు అతను కారు అద్దాన్ని తుడుస్తూ లోపల ఉన్న మిత్రను చూస్తున్నాడు. మిత్ర ఇప్పటికే చాలా భయపడి ఉంది. అంతలో ఆ రమేష్ సార్ ఇద్దరు దొరికారు ఇద్దరు అది చేసుకోబోతుంటే పట్టుకున్న. నేను మిత్రకు చెప్పా మనమిద్దరం పెళ్ళిచేసుకునేవాళ్ళం కదా మనకు

పోలీసు స్టేషనుకు వెలదాము అని చెప్పా కాని తను ఏడుస్తా వద్దు అన్నది. అంతలో జాన్ ఇక్కడ ఏమి చేస్తున్నారు రాత్రి పూట ఎంత రేటుకు మాట్లాడావు అని అన్నాడు. నేను, ఏం మాటలు సార్ అవి నేను ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకునేవాడిని. అవునా... మరి ఇక్కడ ఏం చెస్తున్నారు ఆ... చెప్పరా చెప్పూ మాట పడిపోయిందా. లేదు సార్ ఇక్కడ హాస్పిటల్లో మా నానమ్మను అడ్మిట్ చేసారు సార్. అలాగా చెయ్రా ఫోన్ మీ నానమ్మకు. సార్ ఆవిడ దగ్గర ఫోన్ లేదు సార్. ఆహా ఏ వార్డ్లో ఉందో చెప్పు. సార్ అదీ గుర్తురావట్లేదు సార్. ఎందుకు గుర్తొస్తుంది అక్కడ ఎవరయినా ఉంటే కదా. అంతలో జాన్ కి ఫోన్ వస్తే ఆయన అలా పక్కకు వెళ్ళిపోయాడు. నేను పెద్దాయన అయిన రమేష్ గారికి డబ్బులు తీసుకోండి అని చెప్పి కొంత డబ్బు ఆయన జేబులో పెట్టా ఆయన వెళ్ళిపో అన్నాడు. నేను అమ్మయ్య అనుకొని కార్ని స్టార్ట్ చేసి కొద్దిగ ముందుకెల్లగానే హఠాత్తుగా కారు ముందుకొచ్చి జాన్ కార్ని ఆపాడు. కార్ కీస్ ను తీసుకున్నాడు. అంతలో రమెష్ జోక్యం చేసుకొని, పిల్లలు సార్ పోనీయండి అన్నాడు. అంతలో జాన్ ఏంటి సార్ పోనిచ్చేది, మీరు వచ్చేముందు వీడు ఆ అమ్మాయి

మీద ఉన్నాడు. రమేష్, బాబు నువ్వు అలా చెప్పలేదు కదా నాకు. అంతలో నేను అలా ఏమీ జరగలేదు సార్ అన్నాను. ఆ మరీ ఎలా జరిగింది ఆ... చెప్పు ఎలా జరిగిందో చెప్పరా. నువ్వు చెప్పేసి వెళ్ళిపో, నిజం చెప్పేసి వెల్లిపో..... సార్ ప్లీస్ సార్ మమ్మల్ని వదిలిపెట్టండి సార్ ప్లీస్ అని బతిమిలాడాను కాని జాన్ మా మీద కొద్దిగ కూడా కనికరం చూయించలా. నువ్వు నిజం చెప్పేసి వెల్లిపో. పోలీసు వాళ్ళు మూర్ఖులు అనుకున్నావారా ఊర్కే వదిలేయటానికి ఆ... జాన్ వ్యంగ్యంగా చిరునవ్వుతో. నువ్వు ఆ అమ్మాయిని వాటేసుకున్నవా? వాటేసుకుంటే వాటేసుకున్నాను అని చెప్పేసి తరువాత వెల్లిపో అన్నాడు. వాడు అన్ని సార్లు అడుగుతూనే ఉన్నాడని ఇక మమ్మల్ని వదిలేస్తాడని నేను ఉ అన్నాను. ఆహ్... వాటేసుకొని ఎక్కడ ముద్దు పెట్టావు అని దగ్గర వచ్చి వ్యంగ్యంగ నవ్వుతూ అడిగాడు, నాకయితే కత్తితో గుండె మీద పొడిచినట్టు అయింది. అంతలో రమేష్ జాన్ ని పక్కకి తీసుకెల్లి ఏదో మాట్లాడాడు. అంతలో కార్లో ఉన్న మిత్ర నా చేయి పట్టుకొని ఏడుస్తుంది. వాళ్ళు ఏదో మాట్లాడుకొని నా దగ్గర వచ్చారు. అంతలో ఎవరో కొంత దూరం నుండి ఏంటి

సమస్య అని జాన్ కి అడిగితే జాన్ ఏ.... ఏం.... లేదు జోసెఫ్. ఏమయినా అవసరముంటే పిలుస్తానులే అని అతన్ని అటే పంపించేసాడు. సార్ జనాలు గమనిస్తున్నారు సార్ ప్లీస్ వదిలేయండి సార్ అన్నాను. గమనించనీ మీలాంటి వాళ్ళను రోడ్డు మీద బట్టలిప్పదీసి నడిపించాలి అనేసి చేయి ఎత్తి కొట్టడానికి వచ్చాడు జాన్. ఈ విషయం పోలీసు స్టేషనుకు వెలితే మీరు ఇక జీవితంలో తల ఎత్తుకొని తిరగలేరు అని అన్నారు రమేష్. నేను సార్ ప్లీస్ సార్ దీన్ని పెద్ద విషయం చేయొద్దు సార్ మీకు నేను ఏమి చెయ్యాలన్నా నేను చేస్తాను సార్ అని అన్నాను. జాన్, అవన్నీ నడవవు పోలీసు స్టేషన్ వెల్లాక ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చెద్దాం. అప్పుడు రమేష్, జాన్ సార్ పిల్లలుకదా సార్. అయితే ఇక్కడున్న మనుషులని పిలిపిచ్చి, వీళ్ళ ఇంటివాళ్ళని పిలిపించి ఈ విషయం ఇక్కడే ముగిద్దాం. నేను జాన్ దగ్గర వెళ్ళి సార్ ఇప్పుడు నేను ఏమి చెయ్యాలో చెప్పండి అని అడిగా, రమేష్ సార్ నా చేయి పట్టుకొని పక్కకు తీసుకెళ్ళాడు. నీ దగ్గర ఎంతుంది, 5000 రూపాయలు ఏంటి అదేమీ కుదరదు. సార్ నేను ఏటియం నుండి తీసిస్తాను. జాన్, మిత్ర పక్కకు కూర్చోవడానికి కార్ డోర్ తియ్యబోయాడు

నేను సార్ మీరు వెనక కూర్చోవద్దు అన్నాను. కాని జాన్ రేయ్ నువ్వు పక్కన జరుగు అన్నాడు. అంతలో రమేష్ జాన్ ని సపోర్టు చేస్తు సారు ఆ అమ్మాయిని ఏమీ చెయ్యడు అని చెప్పి మెల్లగా నా చెవులో ఈ విషయం పెద్దచేయొద్దు అని అనుకుంటూ డ్రైవర్ పక్క సీట్లో వెళ్ళి కూర్చున్నాడు. జాన్ నాకు కార్ కీస్ నా చేతికి ఎటకారంగా నవ్వుతూ ఇచ్చాడు. జాన్ వ్యంగ్యంగా నవ్వుతూ లోపల వెళ్ళి మిత్ర పక్కన కూర్చున్నాడు. అతను ఒక చేయి సీటు వెనుక పెట్టుకొని ఇంకొక చేయిని తొడమీద ముందుకు వెనక్కు రాస్తూ ఎటకారపు నవ్వుతో కూర్చున్నాడు, నేను రమేష్ సార్ను మీరు వెనక కూర్చుంటారా అని అడిగా అతను ఉహూ అన్నాడు. రమేష్ గారు మీరు కూడా వెనక్కు రండి నేను మధ్యలో కూర్చుంటా మంచి వసతిగా ఉంటుంది అని రెండు చేతులు విరిచాడు జాన్. మిత్ర డ్రైవర్ పక్క సీటు వెనుకాల కూర్చొని ఉంది. నేను కార్ ఫ్రంట్ మిర్రర్ను మిత్ర మరియు జాన్ పూర్తిగా కనిపించేటట్టు సరి చేసుకున్న. ఇక కార్ స్టార్ట్ చేసి ముందుకెళ్ళా. జాన్ మిత్రతో నీ పేరు ఏంటి చెప్పు. మిత్ర సమాధానమివ్వలేదు. ఏంటి నోట్లో ఏమయిన అరటిపండు

ఉందా పేరు చెప్పు అన్నాడు. నేను నిస్సహాయంతో కోపంగా జాన్ వైపు చూసా, ముందుకు చూసి కార్ నడుపురా అన్నాడు జాన్. కాసేపు తరువాత మిత్ర తన పేరు ఆ జాన్ కి చెప్పింది. అహ్హా ఇంత మంచి పేరు పెట్టుకొని చెప్పడానికి అంత సిగ్గెందుకు. అంతలో ఏటియం దగ్గరకు వచ్చాము నేను చటుక్కున కారు కీ తీసుకొని ఏటియం దగ్గరకు వెళ్ళా.. కానీ అది పనిచేయట్లేదు ఆ విషయం జాన్ కి చెప్పాను. నీ దగ్గర డబ్బులు తీసుకోకుండ పని జరుగుతుందేమొ ఆలోచిద్దాము నువ్వు లోపలకు వచ్చేయ్ అన్నాడు. నాకు వాడి ఉద్దేషం అర్ధమయింది. అప్పుడు రమేష్ ఏదయినా పాట పెడదాము, పాటేమీ పెట్టొద్దు ఈ అజయ్ గాడు పాడతాడు. నాకు పాట పాడేకి రాదు సార్ అన్నాను. జాన్ మరియు రమేష్ ఇద్దరు ఒక వ్యంగ్య భావం వచ్చే పాటలో నన్ను-మిత్రను కలిపి పాడారు. ఆ తరువాత జాన్ కార్ను పక్కకు ఆపు అన్నాడు. ఇక్కడ ఏదో వాసన వస్తుందే ఏ వాసన అని రమేష్ అడిగితే జాన్ సిగరెట్టు అని చెప్పి అటు వెనక్కు ముందుకు చూసి మిత్ర నువ్వు ఏమయినా తాగావ, చెప్పు. ఏది ఒక సారి నా మొహం మీద ఊదు, ఒక్క సారి ఊదు తెలిసిపోతుంది నువ్వా కాదా అని

అడిగి మిత్ర దగ్గరగా వెళ్ళి గట్టిగా గాలి పీలుస్తూ కళ్ళు మూసుకుంటూ మైకంతో వాడి సీటుకు వాలిపోయాడు. నేను జాన్ ని కోపంగా చూస్తుండిపోయాను. వాడు నువ్వు బయటకు దిగు అని చెప్పి వాడు కార్ దిగి బయటకు వచ్చాడు. అప్పుడు నేను కూడా బయటకు దిగాను. బయటకు దిగంగనే వాడు నన్ను కార్ నుండి కాస్త దూరం తీసుకెళ్ళి అజయ్ ఎక్కడ నుండి తెచ్చావు ఈ అమ్మాయిని 5000 రూపాయలకు, ఆ ఏ... చెప్పు నీ వయసులో ఉండే అబ్బాయిలు చేసే పనే ఇది చెప్పూ. ఎక్కడ నుండి తీసుకొచ్చావు. అప్పుడు నాకు ఫోన్ వచ్చింది. అది ఎవరు అని చూసే సరికి ఆ ఫోన్ జాన్ లాగేసుకున్నాడు. తరువాత వేగంగా కార్ వైపుకు వెళ్లి కార్ డోరు తీసి మిత్రను తన బ్యాగ్లో ఇందులో ఏముంది చెప్పు అని చెప్పి లాక్కున్నాడు అందులో వెతుకుతూ ఇందులో అదిలేదా లేదా... అన్నాడు. నాకు కోపం వచ్చి వాన్ని నేను లాగి అవతలకు నెట్టేస. నిస్సహాయంగా అవమానంతో, బాధతో మిత్రా మనము స్టేషన్ కు వెళ్దాం, ఏం జరిగినా మనము ఎదుర్కుందాం అన్నాను. కానీ... మిత్ర ఏడుస్తూ ఉండి పోయింది. అంతలో నన్ను వాడు నా కాలర్ పట్టుకొని లాగాడు, నేను వాన్ని నా కాళ్ళతో కొట్టి

సెట్టేసా. ఆ తరువాత మిత్రా... మనము ఎలాగో పెళ్ళి చేసుకొని కలిసి జీవించాలి మనము స్టేషన్ కు వెళ్ళి ఫేస్ చేద్దం అన్నాను. తను ఓకే అనింటే అప్పుడు విషయం వేరేలాగుండేది. కాని తను ఈ విషయం మా నాన్నకు తెలిస్తే నేను ఆత్మహత్య చేసుకుంటా అన్నది. అంతలో జాన్ వచ్చి నన్ను రోడ్డు మీద సెట్టి బాగానే కుమ్మాడు. అంతలో అక్కడ నుంచి ఐదు మంది స్టూడెంట్స్ ఆ రోడ్డు వైపుకి వస్తున్నారు, నేను గట్టిగా అరచి వాళ్ళ సహాయం తీసుకుందాము అనుకునే లోపు. జాన్ ఇలా మాట కలిపాడు, ఇప్పుడు నిన్ను నీ మిత్రను ఇబ్బంది పెట్టేది మేమిద్దరమే. ఆ పిల్లలు మా వాళ్ళే. వాళ్ళని పిలవాలా అప్పుడు అందరూ కలిసి ఆడుకుంటారు చెప్పు అని అన్నాడు. అంతలో వాడు నా కాలర్ని వదిలేసి రమేష్ గాడికి ఆ... రమేష్ సార్ ఏమయింది ఆ విషయం అని చెప్పి టాపిక్ మార్చి మాట్లాడాడు తరువాత ఆ పిల్లలు దగ్గరకు రాంగానే ఈ రాత్రి పూట ఏం చేస్తున్నారు అని చెప్పి వాళ్ళతో మాట్లాడాడు వాళ్ళు వెళ్ళిపోయారు. నార్త్ ఇండియన్ స్టూడెంట్స్ మంచి గట్టిగా ఉంటారు వాళ్ళు వచ్చింటే నీ మిత్ర పని అయ్యేది అన్నాడు. రమేష్ జాన్ ని పక్కకు తీసుకెళ్ళాడు కొద్దిగ దూరంగానే తీసుకెల్లాడు. నాకు కార్ తీసి

వెళ్ళిపోయే అవకాశం ఉండింది. కార్ స్టార్ట్ చేయబోయా అంతలోనే అక్కడ ఇంట్లో ఉండే ఒకతను నా మొహం మీద టార్చ్ లైట్ వేసి ఏంటి చాలా సేపు ఇక్కడ కార్ ఇక్కడ ఉంచి ఏం చేస్తున్నావు అన్నాడు అంతలో జాన్ రమేష్ కార్ దగ్గర వచ్చి. ఆ ఏం లేదు సార్ ఒక పేషంట్ కి బ్లడ్ కావాలి దాని గురించి మాట్లాడుతున్నాను ఈ అబ్బాయితో. చాలా సేపయింది పోలీసులని పిలవాలా అని ఆ ఇంట్లో ఉండే అతను అన్నాడు. దానికి జాన్ అఖ్ఖర్లేదు సార్ అంటూ తొందరతొందరగా కార్ లోపల కూర్చొని తొందరగా పదా పోలీసు వస్తే పెద్ద సీన్ అవుతాది. ఆ ఇంట్లో ఉండే అతను మేము వెళ్ళే వరకు అతను లోపలకు వెళ్ళలేదు. ఇక బండితీ తొందరగా అని నాకు చెప్పాడు నాకు వచ్చిన మంచి అవకాశం చేజారిపోయింది. వాడు ఏదో దాస్తున్నాడని, వీడు పోలీసు కాదేమో అని అనుకునే లోపు, ఆటోను నా కార్ ముందు ఆపేసి, ఆటో నుండి ఒకతను దిగి, మా కారులో ఉండే జాన్ ను పక్కన కూర్చొనున్న మిత్రను చూసి. ఒరేయ్ జాన్ ఈ అంజికి సగం ఇవ్వరా అని తాగిన మత్తులో మాట్లాడాడు. జాన్ కి అతనికి గొడవ మొదలయింది. నేను జాన్ చేయి పట్టుకొని సీన్ చేయొద్దని బతిమిలాడా. అంతలో అంజిని

రమేష్ పంపించేశాడు. ఇక జాన్ అతని మీద నేను చేయి చేసుకున్నందుకు నా మీద కోపంలో రమేష్ వీన్ని దూరంగా తీసుకెళ్ళు అని చెప్పాడు. నేను ఇక్కడ నుండి వెల్లను గాక వెల్లను అని అన్నాను. అప్పుడు రమేష్ జాన్ సార్ మీరు కార్ డోర్ తెరిచి పెట్టి లోపల వెల్లి ఆ పిల్లతో మాట్లాడండి అని చెప్పి రమేష్ నా చేయి పట్టుకొని లాగాడు. నేను అతని మొహం దీనంగా చూడగా బాబు.. నీకు నా మీద విశ్వాసం లేదా అని చెప్పి నన్ను కార్ వెనక్కు తీసుకెళ్ళాడు. రమేష్ టాపిక్ మార్చడానికి, ఇంతకీ మీరిద్దరు ఎవరు అని అడిగాడు నేను అప్పుడు ఉండే కోపంలో నేను అన్ని ఐడీ కార్డులు చూయించా, మిత్ర చదివే కాలేజి ఏం చదువుతుందో అది కూడా చెప్పా. అంతలో తెరిచి ఉన్న కార్ తలుపు గట్టిగా మూయబడ్డది. నేను వెంటనే కార్ దగ్గరకు వెళ్ళి గబ గబా కారు అద్దం నుంచి లోపలకు చూసా, తరువాత కార్ ఫ్రంట్ డోర్ తీయడానికి ప్రయత్నించా అది లాక్లో ఉండింది. జాన్ నవ్వుతూ కార్ డోర్ తీసి ఆ అమ్మాయికి ఎవరు అసలయిన మగాడు అని ఇప్పుడు అర్థమయింటుంది అని అన్నాడు. నేను వెంటనే కార్ లోపలికి వెళ్ళా లోపల మిత్ర ఏడుస్తూ ఉండింది మిత్రను చేత్తో కదిపి

పిలిచా తన ముఖాన్ని చూస్తే ఏదో జరగరానిది జరిగినట్టు నాకు అనిపించింది. అంతలో జాన్ కార్ దగ్గరకు వచ్చి ఏంటీ ఏంటి సమస్య ఇప్పటి వరకు ఆ పిల్ల నవ్వుతూ ఉండింది నీ మొహం చూసిన తరువాతే ఆమె ఏడుస్తున్నది. రేయ్ అజయ్ ఆమెను నవ్వమని చెప్పు అని జాన్ నాకంటున్నాడు. జాన్ గట్టిగా అరుస్తూ మీరు ఇక్కడ నుండి వెళ్ళాళా వద్దా? లేదా... నేను జనాల్ని పిలవాల్నా అన్నాడు జాన్. నేను మిత్రా... అని పిలిచా ఆమె కంట్లో నీరు ఆగట్లేదు అది చూసిన తరువాత నా కళ్ళలో కూడ ఇక కన్నీరు ఆగలేదు. మనము వెళ్ళిపోదాం మిత్ర అని చెప్పంగనే తను కన్నీటిని తుడుచుకొని తలను ఊపింది. అప్పుడు జాన్ చూశావా ఇంత వరకు నవ్వుతూ ఉండింది ఆ పిల్ల అని చెప్పి. రేయ్ అజయ్ నువ్వు బయటకు రా, బయటకు రా... ఆ అమ్మాయి నా చెల్లలు లాంటిది అని అన్నాడు. నువ్వు వీల్లని వదిలేలా లేవు. నేను వెల్తున్నా అని చెప్పి రమేష్ వెళ్ళి పోయాడు. జాన్ మా ఇద్దరితో మీకు ఆకలి వేయట్లేదా, అని అడిగాడు నేను లేదు అన్నాను కోపంగా. రేయ్ నీకు ఆకలి లేకున్న ఆమె ఎంత ఆకలితో ఉండిందో నీకంటే నాకు బాగా తెలుసు అని డబల్ మీనింగ్లో మాట్లాడాడు. ఆ

మాట మిత్రకు చాలా బాధ కలిగించింది. సార్ మేము వెల్తాము సార్ అని జాన్ ని బతిమిలాడా. అజయ్ మనమిద్దరం అక్కడి హోటల్కి వెల్లి భోజనం తీసుకొని వద్దాం. అంతవరకు ఈ పిల్ల లోపలే కూర్చోని. ఏం భయపడొద్దు ఇది నా కంట్రోల్లో ఉండే ఏరియా అని చెప్పి. వాడితో పాటు నన్నూ తీసుకెళ్ళాడు. బాగా రాత్రి కావడంతో అక్కడ అరటి పండ్లు ఉన్నాయని చెబితే జాన్ అరటి పండ్లు కొనుక్కొని డబ్బులు ఇవ్వు అని జాన్ వెళ్ళిపోయాడు. నేను తొందరగా డబ్బులు ఇచ్చేసి నేను వాడితో పాటు వెళ్ళా. అజయ్ పండు తింటావ అని అడిగాడు నేను వద్దు అన్నాను. మిత్ర నువ్వు తింటావా అని అడిగాడు తను సమాధానమివ్వలేదు. ఏ నువ్వు తినూ మిత్రా. చూడు నువ్వు ఎంత నీరసించిపోయావో అని డబల్ మీనింగ్లో మాట్లాడాడు. తినూ తినూ అని చెప్పేసరికి మిత్ర కొద్దిగా కొరికి తిన్నది ఆ పండుని వీడు నోట్లో పెట్టుకుని ఊ ఊ అని విచిత్రమైన శబ్దాలతో తిన్నాడు. నాకు వాడిని నరికేద్దం అనిపించింది. మీకు కావాలంటే ఓ రూముని అరేంజ్ చేస్తా రెస్ట్ తీసుకొని ఉదయం వెళ్ళిపోండి అన్నాడు. వద్దు అన్నాను. మీకు అంత అత్యవసరమా ఇప్పుడు మీరు ఇంటికెల్లడము అని జాన్ నా

వైపు చూశాడు. నేను వాడి వైపు నిస్సహాయమైన కోపంతో చూశాను. అప్పుడు వాడు నీకు అవసరానికి డబ్బులు ఉన్నాయా.. ఇవ్వాలా.. అని నా దగ్గర నుండి 10000 రూపాయలు తీసుకున్నాడు. తరువాత నా ఫోన్ నాకు ఇచ్చేసి నీ ఫోన్ నంబర్ ఇవ్వు మీరు ఇంటికి చేరారాలేదా అని తెలుసుకోవాలికదా? పోలీసులము కదా అని అన్నాడు. నా దగ్గర నుండి నా నంబర్ తీసుకొని కార్ కీ ఇచ్చి జాగ్రత్తగా వెళ్ళండి అన్నాడు. నేను ఆ వీడియో డిలీట్ చేస్తారా అని అడిగితే. నువ్వు దాని గురించి చింత చేయొద్దు నేను వీడియోనే తీలేదు వెల్లు అన్నాడు. ఇక కార్ తీసుకొని నేను మిత్రతో పాటు బయలు దేరాను. మేమిద్దరము దారి మధ్యలో మాట్లాడుకోలేదు. రాత్రంతా తను పడుకోలేదు. తెల్లవారుజామున మిత్ర ఉండే హాస్టల్ దగ్గర కార్ ఆపాను. మిత్ర దిగేటప్పుడు.... మిత్రా........... వాడు నిన్ను ఏమి చేసాడు.... కార్ డోరు మూసి వాడు నిన్ను ఏమి చేసాడూ అని అడిగా.

మిత్ర ఏడుస్తూ ఇన్ని గంటల తరువాత నీకు ఈ విషయం అడగాలనిపించిందా. నువ్వు కనీసం నన్ను ఓకెనా అనికూడా అడగలేదు అని చెప్పి కోపంగా కన్నీటితో కారు దిగి వెల్తుంది.

నేను వెంటనే కారు దిగి మిత్రను పట్టుకొని మిత్ర నువ్వు చెప్పు ఏం జరిగింది చెప్పు నేను మగాడిని అని నీకు తెలియాలి.... నువ్వు చెప్పు.... అంతలో మిత్ర నా ముఖాన్ని చూస్తూ నీ మగతనం నిన్న చూడలేదే అజయ్. ఒక్క ఐదు సెకన్లు నా నోట మాట రాలేదు. కోపంతో కార్ తీసుకొని మిత్రను గమనించకుండా వెళ్ళిపోయాను మిత్ర షాకింగా నా వైపు చూస్తుండి పోయింది.

..........****..........

## ప్రతీకారాం

ఆ రోజు నేను మిత్రకు ఫోన్ చేయలేదు నాకు అస్సలు నిద్ర పట్టలేదు. ఆ రోజు జరిగింది పదే పదే జ్ఞాపకం వస్తుండింది. వాడు మాట్లాడిన మాటలు వాడి డబుల్ మీనింగ్ మాటలు విని నాకు పిచ్చి పట్టినంత కోపం వచ్చింది. రెండు రోజులు రూము బయటకు రాలేదు. అమ్మ పిలిచినా ఏదో చెప్పేసి పంపించేసా. మిత్ర నాకు చాలా సార్లు ఫోన్ చేసింది కానీ నేను ఎత్తలేదు. ఐదు రోజుల తరువాత సుధీర్, మా ఇంటికి వచ్చి రేయ్ అజయ్ మిత్ర ఫోన్ చేస్తే ఎత్తట్లేదంటా అని అడిగాడు. నేను అదేమి లేదురా ఆఫీసు టెన్షన్ అంతే అని చెప్పి అక్కడ నుంచి వెళ్ళిపోయా. ఆఖరికి ఆ జాన్ మీద నేను ప్రతీకారాన్ని తీసుకోవాలని నిర్ణయించుకున్నా.

తెల్లవారు జామున నేను ఇంట్లో ఎవరికి చెప్పకుండా కార్ తీసుకొని బయలుదేరా. ఆ హాస్పిటల్ పార్కింగ్ ఏరియ దగ్గరలో కార్ సైడ్లో ఆపుకొని అక్కడ వచ్చిపోయే వాళ్ళను గమనిస్తూ ఉన్నా. అక్కడే ఉన్న ఓ చిన్న హోటల్లో అల్పాహారం తీసుకొని కార్లో వచ్చి కూర్చున్న. కాసేపటి తరువాత ఓ ఆంబులెన్స్ వ్యాన్ నా ఎదురుగా వస్తుంది. అందులో జాన్ తెల్లని దుస్తులు

వేసుకొని ఉన్నాడు. కాస్త దూరంలో వ్యాన్ను పార్క్ చేసి అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లతో మాట్లాడుకుంటూ నిలబడ్డాడు. నాకు వాడి బాగోతం అర్ధమయిపోయింది. నేను తిన్నగా ఆ రోజు రాత్రి కార్ పార్క్ చేసిన ఏరియాలో కార్ పార్క్ చేశా. కార్ లోపల నుంచే జాన్ చేసే నడవడికలు గమనిస్తున్నా. వాడు రాత్రులు మాత్రమే కాదు పగలు కూడా అలాంటి విషయాల్లో ఏ మాత్రం మార్పు కనిపించలేదు. వాడి పక్కన నుంచి వెళ్ళే కాలేజి అమ్మాయిలను కూడా అదేలా పైన నుండి కింది వరకు వెనుక నుండి చూస్తున్నాడు. అంతలో జాన్ నా కారుని చూసేశాడు. వాడు కంగారుగా నా వైపు వస్తున్నాడు అనుకున్నా. కాని వాడు నవ్వుకుంటూ ముఖం మీద చిరునవ్వు పెట్టుకొని నా కార్ దగ్గర వచ్చాడు. వాడు ఆ రోజు రాత్రి మాతో చేసిన పని వాడికి కొత్తేమీకాదని వాడు దొరికిన కొత్తవాళ్ళతో వీడు ఇలాగే చేస్తాడని నాకు అప్పుడు అర్ధమయింది. జాన్ కార్ దగ్గరకి వచ్చాక కార్ అద్దం దింపమన్నాడు. జాన్ రెండు మూడు సార్లు చెప్పే వరకు వాడిని అలాగే కోపంగా చూశా. తరువాత కార్ అద్దాన్ని మెల్లగా వాడి వేళ్ళు మాత్రమే లోనికి వచ్చేటట్టు అద్దాన్ని కిందికి దింపా. వాడి వేళ్ళు వాటి మీద పెట్టంగనే నేను

అద్దాన్ని ముయ్యసాగా. అప్పుడు వాడు వేళ్ళను వెనక్కు తీసుకున్నాడు కాసేపు వాడిని ఆట పట్టించా. వాడే కార్ డోర్ని తెరిచేటట్టు అద్దాన్ని దింపాను. అప్పుడు వాడే అద్దాన్ని గట్టిగా పట్టుకొని డోర్ని తెరిచాడు. ఏంట్రా ఆట్లాడుతున్నావ్ అని చెప్పి సీట్లో కూర్చోని ఆమె ఎక్కడా అని వెనక్కు తిరిగి చూశాడు. నేను ఏమి మాట్లాడకుండా వాడి కళ్ళని కోపంగా చూశా. వాడికి అనుమానం వచ్చింది నేను ఏమో చెయ్యడానికి వచ్చానని. నేను ఆ రోజు రాత్రి కార్లో మిత్ర కూర్చున్న చోటను వెనక్కు తిరిగి చూశా వాడు ట్టక్కున తిరిగి వెనక్కు చూశాడు. నేను ఎవరినైనా తీసుకొని వచ్చానేమో అని వాడు అనుకున్నాడు. ఏంట్రా ఎందుకు వచ్చావు ఇక్కడికి, నా పని చూద్దామని వచ్చావా అని వాడు నా అరిచేయిని గట్టిగా పట్టుకొని నువ్వు బయలుదేరు అని బెదిరించి వెళ్ళిపోయాడు. నేను అక్కడే ఉన్నా. వాడు తిరిగి నా వైపు చేయి చూయించి వెళ్ళు అని కోపంగా చేయితో సైగ చేశాడు. వాడి గురించి తెలిసింది కదా అని నేను అక్కడ నుంచి బయలుదేరి పక్కసందులో వెల్తుంటే ఆడవాళ్ళ బట్టలను సవరణ చేసుకుంటున్నాడు రమేష్. నేను కారు దిగి వాడి పనిపడదామనేలోగా జాన్ నన్ను చూసేశాడు. వాడు ఇక

హడావిడిగా నా వైపు వస్తున్నాడు. నేను ఇక తొందరగా కార్ స్టార్ట్ చేసి అక్కడ నుంచి వెళ్లిపోయా. దాదాపు ఊరి బయటకు వెళ్ళి ఆలొచించా ఆ టెన్షన్లో ఏమి ఐడియాలు రావట్లేదు. నేను అక్కడ ఉన్న పెద్ద ఎ.సి. రెస్టారంట్కు వెళ్లి భోజనం చేశా ఒక చిల్డ్ స్ప్రైట్ తీసుకొని ఊరి బయటకు వెళ్ళా ఓ పెద్ద చెట్టుకింద కారుని ఆపేసి ఎ.సి. వేసుకొని ఆలొచించా. అప్పుడు ఒక మంచి ఐడియా వచ్చింది, అది చాలా రిస్క్ కానీ నేను అప్పటికే సగం చచ్చున్న, భయానికి తావేలేదు. జాన్ భోజనానికి ఇంటికి వెళ్ళితే వాడి ఇల్లు కనుక్కోవచ్చని. వాడు నా మిత్రను ఎల చేశాడో వాడికి ఆ బాధ ఎలా ఉంటుందని వాడికి తెలిసొచ్చేటట్టు చేయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే జాన్ లాంటి మృగాలకు ఇలా చేస్తేనే అర్థమవుతుంది కాబట్టి. నేను నా షర్టు-ప్యాంట్ ఇప్పేసి టీ షర్టు-షాట్స్ వేసుకున్నా, తలకు క్యాప్ పెట్టుకొని మెడకు కర్చీఫ్ కట్టుకొని కార్ను లాక్ చేసి షేర్ ఆటోలో ఆ హాస్పిటల్ కి వెళ్ళా. హాస్పిటల్లో జనరల్ వార్డ్లో జాన్ ఓ అందమయిన నర్స్ తో పదా ఇంటికి వెలదాం భోజనానికని పిలుస్తున్నాడు, ఇద్దరూ నా ముందు నుండి వెళ్ళారు నేను వాళ్ళ వెనుక వెళ్ళా. వారి మాటలతో నాకు

అర్థమైపోయింది వీళ్ళు భార్యా-భర్తని. వెంటనే నేను రాపిడోలో ఊరిబయట నా కార్ ఉండే లొకేషన్ వరకు బుక్ చేసుకున్న, ఎందుకంటే హాస్పిటల్ దగ్గర ఉండే ఆటో డ్రైవర్లు వీడి ఫ్రెండ్స్ కాబట్టి అలా చెయ్యల్సివచ్చింది. జాన్ అతని భార్య అక్కడ తినే వస్తువులు కొంటున్నారు. ఆ సమయములో బైక్ అతను హాస్పిటల్ ఎదురుగ నిలబడి ఫోన్ చేశాడు. నేను అతన్ని చూసి ఓ ఐదు నిమిషాల్లో వస్తాను అక్కడ కార్ పార్కింగ్ దగ్గర వేచి ఉండండి అన్నాను. వీళ్ళు వస్తువులను కొనుక్కుని వాన్ దగ్గర వెళ్ళేటప్పుడు బయలు దేరితే సరిపోతుందని నేను ఆలోచించి వాళ్ళని గమనిస్తున్నా. ఇక వాళ్ళు వాన్ దగ్గరకు వెల్తున్నప్పుడు త్వరగా పరిగెత్తుకుంటూ పార్కింగ్ ఏరియాకు వెళ్ళి బైక్ ఎక్కాను. ఆ బైక్ అతను వేరే రూట్లో వెల్తాడేమో అని. నేను అతన్ని బాస్ ఒక చిన్న విన్నపం, ఏంటి చెప్పండి సార్. ముందు మా ఫ్రెండ్ని కలిసి ఈ మందులు అతనికి ఇచ్చి అటునుండి మనము వెళ్ళిపోదాము. నేను మీకు అధికంగా డబ్బులు ఇస్తాను అని అనంగనే అతను నవ్వుతూ ఓకే సార్ అంటూ మీరు చెప్పండి ఎలా వెళ్ళాలి అన్నాడతను. నాకు ఆ ఊరు ముందే కొత్త అసలు ఏమీ తెలియదు. ఒక్క సెకండ్ బ్రదర్

అని చెప్పి ఫోన్ను వైబ్రేషన్  మోడ్లో పెట్టా. ఆ ఆంబులెన్స్ వెళ్ళే వరకు నేను మా ఫ్రెండ్కు ఫోన్ చేసి, ఇప్పుడు వస్తున్నానని మాట్లాడినట్టు నటించాను. ఆంబులెన్స్ బయలు దేరగానే బైక్లో వెళ్ళి జాన్ ఇళ్ళు, బయట నుంచి చూసుకున్నాను. అక్కడ ఐదు నిమిషాలు ఆగి అది వాడి ఇళ్ళని నిర్ధారన అయ్యాక తిన్నగా నేను ఆ బైక్లో కార్ దగ్గరకి వెళ్ళిపోయా.  ఇక నేను ఇంట్లో ఆలోచించా ఏమి చేయాలి, ఏమి చేస్తే వాడికి గుణపాఠం చెప్పగలను. నాకు వాడిని మార్చే కంటే వాడి మీద ప్రతీకారం తీసుకోవాలనే కసి ఎక్కువగా ఉండేది. ఇక నేను వాడి ఇంటికి బైక్లో వెళ్ళి వాడి ఇంటి దగ్గరలో పెట్టేసా. ఇంటి చుట్టు పక్కలా ఎవరూ లేరు, కాలింగ్ బెల్ నొక్కా. వాళ్ళ ఆవిడ తలుపు తీసింది. జాన్ గారు ఇంట్లో ఉన్నారా. ఆయన కొద్ది సేపట్లో వస్తారు ఇంతకీ మీరెవరు. సారీ నా పేరు అజయ్ ఆయన నన్ను ఇంటి దగ్గర కలుస్తానన్నారు అందుకు ఇంటికి వచ్చేశా. నేను వచ్చేసరికి ఆయన ఇంట్లో ఉంటారనుకున్న చాలా దూరం నుండి వస్తున్నా. అంతలో ఆవిడ అలాగా అని చెప్పి, లోపల కూర్చోమన్నది. అక్కయ్య మీ పేరేంటి మీరు ఏమి చేస్తారు. నా పేరు మేరి నేను క్రైస్ట్ హాస్పిటల్లో నర్సుగా పని చేస్తున్నా. అక్కయ్య నాకు

తాగడానికి నీళ్ళు ఇస్తార. అయ్యో నేను అడగటమే మరచిపోయా. పర్వాలేదండి. ఆమె వచ్చే వరకు వాళ్ళ ఇళ్ళంతా గమనించా. ఇదంతా లోపల ఉండే ఆ చిన్న పాప గమనిస్తుందని తరువాత అర్థమయింది. ఆ పాపను పిలిచా తను నేను కూర్చొనున్న హాల్లోకి రాలేదు. తరువాత నేను అక్కడ ఉన్న పేపర్ స్కెచ్ తీసుకొని బొమ్మ వేస్తుంటే అప్పుడు వచ్చి చూస్తుంది. అలా నాతో ఆ పాప కలిసిపోయింది ఆ పాప పేరు సోఫియ మూడవ తరగతి చదువుతుంది. ఆ పాపను వాళ్ళ అమ్మ సోఫీ అని పిలుస్తుంది. ఇంత మంచి కుటుంబం జాన్ కి ఉండగా ఇలా ఎందుకు చేస్తున్నాడో అర్థంకాలేదు. నా మాటలతో మేరి అక్కకు నేను ఏదో బాధలో ఉన్నానని ఆమెకు అర్థమయిపోయింది. మేరి అక్కకు నేను విషయం చెబుదామని అనుకుంటుండగా దూరం నుంచి సోఫి అనే అరుపు. ఆ గొంతు జాన్ దే. అంతలోనే నా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలెట్టింది. నేను ఎంత ధైర్యంతో ఇక్కడి వరకు వచ్చానో ఆ ధైర్యం కాస్తా తగ్గిపోయింది. జాన్ ఇంటి లోపల నన్ను చూడంగనే నా నోట మాట పడిపోయింది. ఇంత సేపు ఏదో చేద్దాం అనుకున్న నేను. ఇక్కడి నుండి బయటపడటం ఎలా అని

ఆలోచిస్తున్నా. నా ధైర్యం సన్నగిల్లి పోయింది. నువ్వు ఇక్కడ ఏమి చేస్తున్నావు అని గట్టిగా అరిచాడు. ఆ అరుపుకి సోఫీ ఏడ్చేసింది. బహుశా ఇంట్లో అంత గట్టిగా ఎప్పుడూ అరవలేదనుకుంటా. వెంటనే సోఫీని మేరి దగ్గరకు తీసుకుంది. జాన్ ఇతను ఎవరు నువ్వు ఇంత గట్టిగా ఎందుకు అరుస్తున్నావు ఆ అబ్బాయి ఏం చేశాడు అని ప్రశ్నల మీద ప్రశ్నలు అడగ సాగింది. వీన్ని నువ్వు ఇంటి లోపలకు ఎందుకు రానిచ్చావ్? ఇక వాళ్ళిద్దరు ఎక్కడ గొడవ పడతారని నేనే, నువ్వు ఇంటికి పిలిచావని ఇంట్లొ వేస్ట్ చెయ్యమని చెప్పావని మేరి అక్కకు చెప్పా. రేయ్ నువ్వు నా ఇంటికి వచ్చి నా పని పడదాం అనుకున్నావా? నీ పప్పులు ఇక్కడేమీ ఉడకవు అన్నాడు. పప్పులు ఉడకడం ఏంటి అని నాకు నవ్వు వచ్చింది. వాడికి కోపం వచ్చింది. మేరికు జాన్ మీద సందేహం వచ్చింది. అంతలో మేరి పక్కింట్లో ఉన్న జోసఫ్ అంకుల్ని పిలుచుకొనిరమ్మని సోఫీకు చెప్పింది. ఎవ్వరిని పిలవక్కర్లేదు అన్నాడు జాన్. మేరి ఇంకొకసారి ఇతను ఎవరు అని జాన్ని అడిగింది. జాన్ సార్ చెప్పండి మన మిద్దరం ఎక్కడ కలిసామో ఎలా పరిచయం పెరిగిందో నీకు నాకు మధ్య ఉండే బంధం

చెప్పండి సార్ అన్నాను. జాన్ నా వైపు కోపంగా చూస్తున్నాడు కాని ఏమి మాట్లాడలేక పోయాడు. ఇప్పుడు అతని భార్య అతని కళ్ళ ఎదురుగా ఉందికదా ఏం మాట్లాడ్తాడు పాపం. ఏంటి సార్ మాట్లాడట్లేదు భయమేస్తుందా అన్నాను. నిన్ను చూసి నాకేంట్రా భయం. సోఫి ముందు నిన్ను కొట్టడమెందుకని వదిలేసా, లేకపోతేనా...... అవునులేండి జాన్ సార్ మీరు ఈ ఊర్లో పెద్ద పోలీసు కదా, కొట్టడము మీకు కొత్తేమీకాదులేండి. ఆ మాట విన్న మేరీకు విషయము కాస్త అర్థమయింది. మేరి అస్తమానం ఇతనెవరు అని జాన్ కు అడగడం జాన్ బదులు ఇవ్వకుండా నా వైపు కోపంగా చూడ్డం అలా కొనసాగుతుండింది. అప్పుడు మేరి నన్ను ఇక్కడ నుండి వెళ్లిపో అన్నది. అక్కా నేను వచ్చిన పని పూర్తి అయ్యే వరకు ఇక్కడ నుంచి వెళ్లిపోయే ప్రసక్తే లేదు అన్నాను. అంతలోనే జాన్ నా చంప మీద గట్టిగా కొట్టేశాడు. కాసేపు నా తల తిరిగినట్టయింది. జాన్ నా దగ్గర ఆ రోజు తీసుకున్న డబ్బుని నా మొహం మీద విసిరేసాడు. నాకు పట్టరాని కోపం వచ్చింది వెంటనే సోఫా మీద నుంచి లేచి రేయ్ జాన్ నువ్వు చేసిన బాగోతం, నీ భార్యకు తెలిస్తే ఆ డబ్బు నీ మొహం మీద కాదు నీ శవం మీద విసురుతుంది అని గట్టిగా

అరుస్తూ చెప్పాను. వాడు అప్పుడు బెదిరిపోయాడు. అంతలో ఎవరో ఒక పెద్దావిడ మేరి అక్కతో మాట్లాడటానికి వచ్చింది. వాళ్ళు ఆవిడతో మాట్లాడే క్రమంలో నేను వాళ్ళ ఇంటి వెనుకటి వాకిలి నుండి బయటకు వెళ్ళి, నా బైక్లో దాచి పెట్టుకున్న టేసర్ గన్నుని తీసుకున్న. నేను మెల్లగా వెనుకటి డోర్ నుంచి లోపల వచ్చి వాళ్ళ బెడ్రూంలో దాక్కున్నా. అంతలో ఆవిడతో మాటలు ముగించుకుని లోపలకి వచ్చారు. నేను ఆ టేసర్ గన్నుని వాడి కాళ్ల మీద షూట్ చేసే సరికి వాడు ఆ హై వోల్టేజ్ షాక్కి కింద పడిపోయాడు. అంతలో మేరి అక్క నన్ను ఆపడానికి వస్తే ఆమెను సోఫా మీద తోసేసాను. కాని ఆవిడ కాలు అక్కడ ఉన్న టేబుల్కి తగిలి జాన్ పక్కన పడిపోయింది. ఇక నేను ఆలస్యం చేయకుండా ఇంటి ఫ్రంట్ డోర్ని మూసేసాను. అంతలో ఆ చిన్న పాప అయిన సోఫి నా కాళ్ళని పట్టుకొని ఏడుస్తుంది. ఆ పాప ఏడవటం చూసే సరికి నా మనస్సు కరిగిపోయింది. సోఫిని ఎత్తుకొని నేను ఇది ఒక ఆట సోఫి చూడు నా చేతిలో గన్నుంది మీ నాన్న కింద పడున్నాడు. ఇది దొంగ-పోలీస్ ఆట పాప అన్నాను. అంతలో జాన్ మరియు మేరీ రేయ్ నా పాపను వదిలేయ్రా అని బతిమిలాడారు. అప్పుడు నేను జాన్ తో ఇలా

అన్నాను. ఇప్పుడు నువ్వు అడుక్కోవడం చూస్తే నేను నిన్ను ఆ రోజు రాత్రి బతిమిలాడింది గుర్తొస్తుంది. అప్పుడు జాన్ కు ఆపుకోలేని కోపంతో రేయ్........ అజయ్ ఆ రోజు నిన్ను ఆమెను వదిలేసింది తప్పైపోయింది అక్కడే మీ సంగతి ముగించేసేయాల్సింది అని చెప్పిన క్షణం వాడికి ఏదో తప్పు మాట్లాడేసా అని సందేహం కలిగింది. జాన్ సార్ నోరు జారేసారుగా అని నేను చిరునవ్వు నవ్వా. మేరికి ఇక ఆ రోజు జాన్ కు మరియు ఆ అమ్మాయి మధ్య ఏదో జరిగింది అన్న విషయం పూర్తిగా అర్థమయింది. ఇక జాన్ గాడికి నేను టార్చర్ పెట్టాల్సిన అవసరము ఏ మాత్రము లేదు. జీవితాంతం ఆ పని ఇక మేరి అక్క చూసుకుంటుంది కదా. సోఫీ నీకు ఒక చిన్న కథ చెబుతానే అని అనే సరికి జాన్ గాడికి కోపం వచ్చి రేయ్ ఈ విషయం ఇంతటితో అయిపోలేదు, నీ పని చూస్తా అన్నాడు.

సోఫీ ఆ రోజు రాత్రి కథలో మీ నాన్న పెద్ద పోలీసు మరి నేను దొంగ, దొంగతో పాటు ఒక దొంగది ఉండింది. మా ఇద్దరిని ఈ పోలీసు సార్ ఎలా ఏడిపిచ్చాడంటే ఇప్పుడు నువ్వు ఏడుస్తున్నావు కదా అంతగా ఏడ్పించాడు. ఆ పాపకు ఏం అర్థమయిందో కానీ నేను చెప్పేటప్పుడు స్పష్టంగా మేరి అక్క

వినింది. ఇక జాన్, రేయ్ అజయ్ ఇక చాలు మా కుటుంబంలో చిచ్చు పెట్టకురా ఇంతటితో ఈ విషయం ఆపేయ్ రా అని బతిమిలాడాడు. అంతలో నేను నాకు అప్పుడే ఆపాలని లేదు అని అన్నా అంతే. మేరి అక్కకు పట్టరాని కోపం వచ్చి నా మీదకు వచ్చేసింది నేను భయపడిపోయా. ఒరేయ్ అజయ్ నువ్వు మమ్మల్ని ఏం చెయ్యాలనుకుంటున్నావో నువ్వు చేయి. కానీ అంతకంటే ముందు జాన్ ఆ అమ్మాయిని ఏం చేసాడో చెప్పు అని బెదిరిచ్చింది. అంతలో జాన్ చెప్పరా నేను ఏమీ చెయ్యలేదని చెప్పూ. రేయ్ అజయ్ నేనే కదరా మిమ్మల్ని ఆ పార్కింగ్ ఏరియాలో జనాలు రాకుండా చూసుకున్నది. తరువాత ఆ నార్త్ ఇండియన్ స్టూడెంట్స్ వచ్చినప్పుడు నేనే కదరా మిమ్మల్ని నేను కాపాడింది. ఆ అంజి ఆటోలో వచ్చినప్పుడు మిమ్మల్ని నేనె కదా కాపాడింది. మీరు నాకు పళ్ళు కొనిచ్చిన సంతోషంలో కదా మిమ్మల్ని నేను వదిలిపెట్టింది చెప్పరా. అప్పుడు నాకు కోపం వచ్చి మరి కార్ డోర్ మూసి నా మిత్రను ఏం చేశావు చెప్పరా, చెప్పుటే సాలే. జాన్ పూర్తిగా లొంగిపోయాడు, ఇక వాడి నోటి నుండి ఒకే మాట నేనేమీ చెయ్యలేదు - నేనేమీ చెయ్యలేదు అని. మేరి అక్కకు

నా మీద జాలి-సానుభూతి పెరిగాయి. అప్పుడు మేరి అక్క మీరు నా పక్కన కూర్చుంటారా సార్ ఇప్పుడు అంతా చెబుతారు అన్నాను. మేరి అక్క నా పక్కన కూర్చోంగానే వాడికి నా మిత్ర పక్కన వాడు కూర్చున్నది గుర్తొచ్చి రేయ్ అజయ్ వద్దురా... వద్దురా అజయ్ అని బతిమిలాడాడు. నేను వాడి ముందే నేను మేరి అక్కను ముద్దు పెడుతున్నటుగా దగ్గరగా వెళ్ళి ఇలా ముద్దు పెట్టుకున్నావా? అని అనే సరికి. జాన్ నా కాళ్ళు పట్టుకొని వద్దురా వద్దూ అని  నిస్సహాయ స్థితిలో బతిమిలాడాడు. అప్పుడు నేను అయితే నువ్వు ఇది చెయ్యలేదన్నమాట. తరువాత నేను మేరి అక్కను వాటెసుకుంటున్నట్టు చేయబోగా. వద్దు వద్దు నేను చెబుతా చెబుతా అని వాడు అప్పుడు కార్లో జరిగిన విషయం చెప్పడం ఆరంభించాడు. అదేమిటంటే నేను మిత్ర దగ్గరకు మెల్ల మెల్లగా వెల్తూ ఆ పిల్లను ఒక్క ముద్దు ఇవ్వవా ప్లీస్ అని అడిగా. ఆ అమ్మాయి కార్ డోర్ చివరకు వెల్లింది ఇక నేను ఎవ్వరు చూడట్లేదు, అజయ్ కూడా దూరంగా ఉన్నాడు ఈ విషయం వాడికి కూడా తెలియదు ఒక్కటి ఇవ్వవా అని బలవంతం చేయబోయా అంతలో కార్ డోర్ మూసుకొని పోయింది ఆ పిల్ల

ఒక్కటి నా చంప మీద గట్టిగా ఇచ్చింది. అంతలో నువ్వు వచ్చావు. ఇదే జరిగింది రా అజయ్ నా కూతురి మీద ఒట్టువేసి చెబుతున్నా నమ్ము అన్నాడు. ఇక జాన్ మేరిని సారి మేరి తప్పు జరిగిపోయింది అని చెప్పి ఆమెను బతిమిలాడ సాగాడు. నేను కోపంలో వాడికి ఇక నుండి ఒక అమ్మాయి-అబ్బాయి జంటగా ఉంటే ఏదో చెయ్యాలని నీ మనస్సులో వచ్చే దుర్బుద్ధిని ఆపుకోలేదంటే ఇలా ఇంటికి వచ్చి మర్యాదగా ఇలా చెప్పేవారు ఉండరూ. నేరుగా కొడవలితో నరికి పోతారు అని చెప్పా. వాడు తలదించుకొని నా కాళ్ళు అలాగే పట్టుకొని ఉన్నాడు. కొన్ని క్షణాల తరువాత తన కళ్ళను తుడుచుకుంటూ మేరి తన పాపను తనతో పాటు తీసుకొని ఇంటి తలుపు తీసింది. నేను ఇక అక్కడి నుండి బయటకు వచ్చేసి మిత్రకు ఫోన్ చేశా. నేను జాన్ గాడికి ఇలా చేశానని వివరించా కాని ఆమె స్వరములో కొద్దిగ కూడా సంతోషపడినట్టు నాకు అనిపించలేదు. రేపు ఉదయం బయటకు వెలదాము అని చెప్పి ఫోన్ పెట్టేస. తిన్నగా నేను బైక్లో మా ఇంటికి వెళ్ళిపోయా. ఉదయం కార్ తీసుకొని మిత్రను పికప్ చేసుకోవడానికి వాళ్ళ హాస్టల్ దగ్గర వేచి ఉన్నా. మిత్ర తల దించుకుని మెల్లగా నడుచుకుంటూ వచ్చి కార్లో

కూర్చుంది. ఆమె మొహం చాల నీరసించిపోయి, దీనంగాను కాస్త కోపంగాను, చిరాగ్గానూ ఉండింది. దూరం వెళ్ళాక కార్ ఆపు అన్నది. ఏమయింది అని అడగ్గా? అజయ్ నువ్వు ఏమి తెలుసుకోవాలని అనుకుంటున్నావో అది తెలుసుకొని ముందుకు వెలితే మంచిది. అప్పుడు నేను ఒక చిరునవ్వు నవ్వి నాకు అన్నీ తెలుసురా అని చెప్పి కార్ తీస్తుండగా తను నా చేయి పట్టుకొని. నాకు జవాబు కావాలి అజయ్ అని కోపంగా నా వైపు చూసింది. ఆ తరువాత ఆమె అడిగిన ప్రశ్నకు దిమ్మ దిరిగిపోయింది నాకు. అజయ్ ఆ రోజు ఏమైనా జరిగింటే-వాడు నన్ను ఏమైనా చేసింటే నువ్వు నన్ను పెల్లిచేసుకునేవాడివి కాదు కదా? చెప్పు అజయ్.. నాకు ఒక్క క్షణం నా నోట మాట పడిపోయింది అప్పుడు నేను ఆమె కొసం తెచ్చిన ఉంగరాన్ని తీసుకొని ఆమె ఎడమ చేతిని నా వైపుకు తీసుకుని ఉంగరముని నా చేతిలో పట్టుకుని ఎక్కించబోతే ఆమె ఉంగరపు వ్రేలుని మడిచేసింది ఆ తరువాత వ్రేల్లను మడిచేసి కేవలం మధ్య వేలిని ఎత్తి నా వైపు చూయించి. కార్ దిగేసి ఆటోలో వెళ్ళి పోయింది. నేను షాక్ కి గురయ్యా అలా చూయించిందంటే దాని అర్థం....... ఆ తరువాత ఆమెకు నాకు మాటలు లేవు ఒకరి

నౌకరు కనీసం చూడటం కూడా లేదు. అలా కొన్ని రోజుల తరువాత నేను మా అక్క బయటకు వెళ్తున్నప్పుడు ఒకడు అక్కతో తప్పుగా ప్రవర్తించాడు నేను లాగి వాడికి ఒక్కటిచ్చ. అప్పుడు అక్క నన్ను ప్రేమగా చూసింది. ఎప్పుడూ తిట్టే మా అక్క అప్పటి నుండి నన్ను తిట్టేది కాదు. అప్పుడు మిత్ర విషయములో నేను ఏ తప్పు చేశానో అర్థమయింది.

..........****..........

## నా మాట

మీరు ఈ పుస్తకములో చదివిన సంఘటన రాత్రి పూట జరిగింది. కానీ నిజానికి ఈ విషయం పట్టపగలు కూడా జరగొచ్చు. ఉదా: మీరు ఏదో ఒక పార్క్లో మీ గర్ల్ ఫ్రెండ్తో లేదా మీ ఆవిడతో కానివ్వండి కూర్చున్నారనుకోండి. ఆ ప్రదేశానికి పోలీసులు వచ్చి మిమ్మల్ని ఈ పుస్తకములో చెప్పినట్టు టార్చర్ పెట్టవచ్చు లేదా అసలు పోలీసులు వచ్చి మిమ్మల్ని మరియు మీ ఆవిడను జీప్ ఎక్కించొచ్చు. ఆ సమయములో మీ ఆవిడ తాలిబొట్టు చూయిస్తే యాభై రూపాయలకు మార్కెట్లో తాలి బొట్లు దొరుకుతాయని చెప్పి మీ ఇద్దరిని చితకబాదొచ్చు కూడా.

వాస్తవానికి ఇలా జరిగింది. ఇలా జరిగిన తరువాత కొంత మంది అబ్బాయి-అమ్మాయిలు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఆ నకిలీ పోలీసులను పట్టుకొని అక్కడున్న వాళ్ళు దేహశుద్ధి కూడా చేశారు. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొని ఏం లాభం. చెనిపోయిన వారు తిరిగిరారు కదా. ఇలాంటి వాటికి బలయ్యే వాళ్ళు మరెవ్వరో కాదు వేరే ఊరి నుండి వచ్చిన వాళ్ళు మరియు అదే ఊర్లో ఆ ప్రదేశానికి చెందని

వాళ్ళైతే స్కెచ్చ్ వేసి వారి అవసరాలు తీర్చుకుంటారు తస్మాత్ జాగ్రత్త. ఇలాంటి అవకాశానికి ఎదురు చూసే వాళ్ళు చాలా మంది ఉంటారు. మీకు తెలియకుండానే మీ వీడియో తీసి మీ ఇద్దరిని బ్లాక్ మైల్ చేయొచ్చు. సోషల్ మీడియాలో ఈ వీడియో నీ పెట్టేస్తానని మిమ్మల్ని బెదిరించి మీ దగ్గర ఉన్న నగదు తీసుకోవచ్చు. ఇంకా ఏమైనా చేయొచ్చు. ఇలా జరగకుండా ఉండాలంటే ఏమి చేయకూడదో నాకంటే మీకు బాగా తెలుసు.

వీట్టన్నింటికి ఒకటే మార్గం ఏకాంతంలో చేసేవి బహిరంగంగా చేయొద్దు. మన దేశ సాంప్రదాయాన్ని ఆచరిస్తూ. మన పరువు మనం కాపాడుకుందాం.

..........****..........

ప్రియమైన పాఠకులారా,

నేను వ్రాసిన ఈ పుస్తకాన్ని చదివినందుకు నా కృతజ్ఞతలు. మీయొక్క ఆదరణ, అభిమానాలే నాకు ఇంకొక కథని వ్రాసేందుకు స్ఫూర్తినిస్తాయి. మీ అభిప్రాయాలని నాకు తెలియజేయాలంటే ఈ మెయిల్ అడ్రస్ కు పంపించండి: sridhar29483@gmail.com

ధన్యవాదాలు,

యస్. శ్రీధర్